17వ వసంతంలోకి

సూర్య

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

బుధవారం 3 జనవరి 2024

పేజీలు : 10




## ఉప ముఖ్యమంత్రిని కలిసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జనవరి 02):

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆరు గ్యారంటీ పథకాల అమలును ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు షాద్‌నగర్ నియోజకవర్గ ప్రగతి విషయమై ప్రత్యేకంగా చర్చించినట్లు వీర్లపల్లి తెలిపారు.

# 'ప్రజా పాలన'తో ప్రజల వద్దకే అధికారులు

▶▶ 6 గ్యారెంటీలను అమలు పర్చడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం ▶▶ రాష్ట్ర శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్






వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 02): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నాయకులు అధికారులు ప్రజల వద్దకే వచ్చి దరఖాస్తులను పైసా ఖర్చు లేకుండా స్వీకరించడం జరుగుతుందని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం వికారాబాద్ మున్సిపల్ పరిధి 20వ వార్డు రాజీవ్ గృహకల్ప కాలనీలో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలను అందించడం జరుగుతుందన్నారు. మిగతా 3లో

## అర్హులందరికి సంక్షేమ పథకాలు




చేవెళ్ల (షాబాద్), మేజర్ న్యూస్ (జనవరి 02) : తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ఇస్తున్న గ్యారెంటీ పథకాలు అర్హులైన అందరికి అందుతాయని షాబాద్ తహసీల్దార్ చిన్నప్పలనాయుడు అన్నారు. మం గళవారం మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఎం పీడీవో అనురాధతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాపాలనలో భాగంగా ఈ నెల 6వ తేది వరకు దరఖాస్తులు తీసుకుంటామని, అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇస్మత్బేగం, నాయకులు పామెన నర్సింహులు, అయూబ్, అశ్వక్అలీ, పంచాయితీ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

## కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

తెలిపిన హై కోర్టు అడ్వకేట్ రవికుమార్...



వికారాబాద్,మేజర్‌న్యూస్ (జనవరి02):వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మంగళవారం వికారాబాద్‌కు చెందిన హైకోర్టు అడ్వకేట్ రవి కుమార్ ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా పెట్రోల్ బంకుల్లో భారీగా రద్దీ

-పోటెత్తిన వాహనదారులు -సమ్మె విరమణ ప్రకటనను లెక్కచేయని వాహనదారులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి02):వికారాబాద్ జిల్లాలోని పెట్రోల్ బంకుల్లో రద్దీ ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన హిట్ అండ్ రన్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణలో పెట్రోల్, ఆయిల్ ట్యాంకర్ల యజమానులు, డ్రైవర్లు దర్నా చేపట్టారు. దీంతో పెట్రోల్ కొరత ఏర్పడడంతో మంగళవారం జిల్లాలోని వాహనదారులు ప్రెటోల్ బంకులకు పరుగులు పెట్టారు.వికారాబాద్ జిల్లాలోని పరిగి,తాండూరు,కొడంగల్,వికారాబాద్ నియోజకవర్గాల్లోని అన్ని పెట్రోల్ బంకుల్లో వాహనదారులు కిక్కిరిసి పోయారు. గంటల పాటు బారులు తీరి వాహనాల్లో పెట్రోల్ వేసుకున్నారు. దీంతో జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో వాహనాల రద్దీతో ట్రాపిక్ జామ్ ఏర్పడింది. ఇదిలా ఉండగా కేంద్రానికి వ్యతిరేకంగా చేపట్టిన దర్నాను యజమానులు విరమించుకున్నట్లు ప్రకటన వెలువడింది.అయినా ఆ ప్రకటనను వాహనదారులు లేక్కచేయకుండా పెట్రోల్,డీజీల్ తమ వాహనాల్లో పోయించుకునేందుకు పోటీ పడ్డారు.పెట్రోల్ బంకుల వద్ద వాహనాల రద్దీ ఉండటంతో రహదారులపై కూడా భారీగా ట్రాఫిక్ జాం ఏర్పాడింది.

# ప్రజాపాలన గ్రామసభలతో ప్రజల వద్దకే పాలన ఆరంభమైంది

## - షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొత్తూరు, మేజర్‌న్యూస్ (జనవరి 02): తెలంగాణలో గత పాలకుల నింతృత్వ విధానాలతో కార్యాలయాలకే పరిమితమైన అధికారుల బృందాన్ని ప్రజల చెంతకు చేర్చిన నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన గ్రామసభలకు శ్రీకారం చుట్టినట్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కొత్తూర్ మండలం గూడూరు గ్రామంలో మంగళవారం ఏర్పాటుచేసిన ప్రజాపాలన గ్రామసభకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి మామిడి శ్యాంసుందర్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల అధికారుల బృందంతో కలిసి ప్రజల నుండి దరకాస్తులు స్వీకరించే కార్యక్రమాన్ని వారు లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి మాట్లాడుతూ ప్రజలంతా ప్రభుత్వ పథకాలకు దరకాస్తులు చేసుకొని లబ్ధిపొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొంగల్ల హరినాథ్‌రెడ్డి, ఎస్.బి.పల్లి సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్, కొత్తూర్ ఎంపిపి మధుసూధన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బ్యాగరి సత్యయ్య, ఉప సర్పంచ్ దయానంద్ గుప్తా, కొత్తూరు మాజీ సర్పంచ్ సుదర్శన్‌గౌడ్, ఎంపిడిఓ శరత్‌చంద్రబాబు, చేగూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ మున్నూరు పద్మారావు, మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి



- ప్రజా పాలన లో భారీగా దరఖాస్తు స్వీకరణ
- తాసిల్దార్ బి శ్రీకాంత్ రెడ్డి. ఎంపీ ఓ ఉమారాణి



యాచారం మేజర్ న్యూస్( జనవరి 02): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని యాచారం తాసిల్దార్ బి శ్రీకాంత్ రెడ్డి.. ఎంపీ ఓ ఉమారాణి అన్నారు. మంగళవారం అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం నాలుగవ రోజు కొనసాగుతున్నాయి. మాల్ .నల్లవెల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ పడకంటి కవిత. శేఖర్ గౌడ్ . దేరంగుల రాజు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు 6 గ్యారంటీలకు దరఖాస్తులు భారీగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వినోద్. వార్డు మెంబర్లు. సెక్రటరీ రాజు తదితరులు పాల్గొన్నారు.తక్కల్లపల్లి తండా. తమ్మలోని గూడ లో సర్పంచ్ లు జగదీష్ నాయక్. కాలే సంతోష ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎంపిఓ ఉమారాణి హాజరై ప్రజల దగ్గర దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు. ఆర్ ఐ రామకృష్ణ. సెక్రెటరీ వీరమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.చౌదర్పల్లి లో మండల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు. ప్రతి ఒక్కరికి అర్హులైన వారికి అందుతాయని ప్రజలకు తెలియజేశారు. అధికారులను ఏదైనా తెలియని ఎడల అడిగి తెలుసుకుని జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు.

## టీజీఎల్ఏ రంగారెడ్డి జిల్లా నూతన కమిటీ

★జిల్లా అధ్యక్షులుగా మారం హేమ చంద్రారెడ్డి,ప్రధానకార్యదర్శి అత్తి రామారావు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 02): గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ సంఘం-711 రంగారెడ్డి జిల్లా నూతన కమిటిని రాష్ట్ర అధ్యక్షులు కనక చంద్రం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా మారం హేమ చంద్రారెడ్డి, ప్రధానకార్యదర్శిగా అత్తి రామారావు, అసోసియేషన్ అధ్యక్షులుగా వడ్డిరెడ్డి రామ్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఆర్.రవి, కె.వి.కుమార్‌లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైనా కమిటీ సభ్యులు రాష్ట్ర అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్యాస్ కనెక్షన్ ఈ కేవైసీ కోసం వినియోగదారులు బారులు

★ఎవరు అందోళన చెందాల్సిన అవసరం లేదు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 02): తెలంగాణ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌ను రూ.500 లకే అందిస్తామని చెప్పడంతో గ్యాస్ ఏజెన్సీల వద్ద మహిళలు గ్యాస్ వినియోగదారులు ఈ కేవైసీ కోసం బారులు తీరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ కేవైసీ ఎటువంటి నిర్థిష్ట గడువు విధించనప్పటికి వినియోగదారులు ఆందోళనకు గురువుతున్నారు. గ్యాస్ ఏజెన్సీ నిర్వహకులు వినియోగదారులకు ఎంత వివరించి చెపుతున్న డీలర్ల వద్దకు ఉదయం నుండే క్యూలైన్ కదుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈకేవైసీ తప్పనిసరి చెపితే ప్రతి వినియోగదారుని ఇంటి వద్దకు వచ్చి ఏజెన్సీ వారే చేస్తారని ఎవరు గ్యాస్ ఏజెన్సీల వద్దకు రావద్దని నిర్వహకులు విజ్ఞప్తి చేశారు

## ముఖ్యమంత్రి మాటలతో.. ఫార్మా రైతులు ఆందోళన

- రాష్ట్ర ప్రభుత్వం రెండు నాలుకల ధోరణి విడనాడాలి
- ప్రజలకు ఇచ్చిన వాగ్దానం వెంటనే అమలు చేయాలి
- ఫార్మాసిటీ రైతుల కోసం... బిజెపి మరో ఉద్యమం
- కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్రిపల్లి అంజయ్య యాదవ్



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 02): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఫార్మసిటీ రద్దు చేయబోమని చెప్పడం,. శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా ఫార్మాసిటీ పేరుతో వేలాది ఎకరాల భూములను గుంజుకొని రైతులను ఇబ్బంది పెట్టిందన్నారు. బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులకు అండగా ఉండి.. ఫార్మాసిటీ రైతుల మద్దతు బి ఆర్ ఎస్ పార్టీని శాసనసభ ఎన్నికల్లో ఓడించిన చరిత్ర అని గుర్తు చేశారు. ఇక్కడున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఫార్మాసిటీ రద్దు చేయడం హర్ష వ్యక్తం చేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలకు యాచారం. కందుకూరు. కల్వకుర్తి మండలాల ఫార్మా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు వెంటనే ప్రభుత్వం జీవో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వంపై మరొక ఉద్యమం కోసం వేలాది మంది రైతులతోటి బిజెపి నాయకత్వంలో ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. మూడు మండలాల ప్రజలు అంటే బిఆర్ఎస్ పార్టీకి. కాంగ్రెస్ పార్టీలకు అలుసైపోయిందని ఘాటుగా విమర్శించారు. బిజెపి కార్యకర్తల. నాయకులకు ఫార్మా రైతులకు అండగా నిలవాలని ఆయన పిలువునిచ్చారు.

## బంకుల వద్ద పెట్రోల్ డీజిల్ కై వాహనదారులు క్యూ



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 2): ట్రక్ డ్రైవర్ల సమ్మెతో పెట్రోల్ బంకుల సమీపంలో వాహనదారులు ఇబ్బందిపడ్డ సంఘటన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మంగళవారం ట్రక్ డ్రైవర్లు దేశవ్యాప్తంగా సమ్మె చేయడంతో ఇబ్రహీంపట్నం మండల సమీపంలో ఉన్న పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు పెట్రోల్ కై బారులు తీరారు. బంకుల వద్ద బంక్ యాజమాన్యం నో స్టాక్ బోర్డులు తలిగించడంతో వాహనదారులు అందరూ నిరుత్సాహంతో వెను తిరిగారు. ఒక్కొక్క బంకు సమీపంలో వాహనదారులు పెట్రోల్ కోసం యజమానులతో ఘర్షణ పడడమే గాక ఆందోళనకు గురయ్యారు. బంకులలో పెట్రోల్ డీజిల్ కొరతతో వాహనదారులు పెట్రోల్ పోయించుకోవడం కోసం వాహనాలు నిలపడంతో రోడ్లపై ఇతర వాహనాలకు నిలిచిపోయి అంతరాయం కలిగింది.

## వికసిత్ సంకల్ప యాత్రను విజయవంతం చేద్దాం

కెనరా బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్



కేశంపేట్, మేజర్ న్యూస్ (జనవరి 2) :కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా చేపడుతున్న వికసిత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని కేశంపేట కెనరా బ్యాంక్ మేనేజర్, నోడల్ అధికారి విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చౌలపల్లి ,కోనాయిపల్లి గ్రామాలలో విజయ సంకల్ప యాత్రను చేపట్టారు. ఈ కార్యక్రమానికి చౌలపల్లి గ్రామ సర్పంచ్ గూడ వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు అందాలననే లక్ష్యంతోనే వికాసిత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. దేశ ప్రతిష్టతను ప్రపంచ దేశాలకు తెలిపిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమం గత సంవత్సరం నవంబర్ 15న మొదలై ఈ సంవత్సరం జనవరి 26న ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రొల్లు రఘు రాములు గౌడ్, బ్యాంక్ సిబ్బంది వెంకటేష్, నందీశ్వర్ గ్రామ కార్యదర్శి వెంకటేష్, గ్రామస్తులు కృష్ణయ్య గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

## రాముని అక్షింతలు ఇంటింటికి పంపిణీ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 2 : ఆమనగల్లు మున్సిపాలిటీ లోని 15వ వార్డులో గల శివాలయం కాలనీలో మంగళవారం ఉదయం అయోధ్య రామాలయం నుంచి వచ్చిన అక్షింతల పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రత్యేక పాత్రలో అక్షింతలు తీసుకుని ఇంటింటికి తిరుగుతూ శ్రీరామ నామ జపం పాడుతూ అక్షింతలను అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు పవిత్రమైన అయోధ్య రామాలయం అక్షింతలకు మంగళ హారతులు పట్టి స్వాగతించారు. జనవరి 22న అయోధ్య రామాలయంలో రామ్ లీలా ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రతి ఒక్కరూ ఇండ్లలో 5 దీపాలు వెలిగించి పండగ వాతావరణంలో రామనామ జపం చేయాలని పంపిణీ దారులు భక్తులకు సూచించారు. పంపిణీ కార్యక్రమంలో భక్తులు కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ , దొంతు సత్యనారాయణ, నారాయణ గౌడ్, కోట్ల వెంకటేష్ , చలి చీమల పెంటయ్య, మనోహర్ తదితరులు ఉన్నారు.



కేశంపేట్ , మేజర్ న్యూస్ (జనవరి 2) : షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కి, కోత్తూరు మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కేశంపేట్ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి. మాట్లాడుతూ... శ్రీ శోభాకృఎత నామ సంవత్సరం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజా ప్రతినిధులు ఆయురారోగ్యాలతో ప్రజలకు మంచి సేవా కార్యక్రమాలు చేసి ప్రజలతో మంచి పేరు సంపాదించుకోవాలని భగవంతుడు నియోజకవర్గ ప్రజలను చల్లగా చూడాలని ప్రజా ప్రతినిధులకు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# 'ప్రజా పాలన'తో ప్రజల వద్దకే అధికారులు

మొదటిపేజీ తరువాయి...



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

ఒక్కటే దరఖాస్తుతో అన్ని గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రేషన్ కార్డుల కోసం తెల్ల కాగితంపై దరఖాస్తులు రాసి ఇవ్వాలని అన్నారు. ముందుగా అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డులు అందించిన పిదప మిగతా పథకాలను అమలు పరచడం జరుగుతుందని అన్నారు. తనకు ప్రజలు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి అన్ని విధాలుగా రాజీవ్ గృహ కల్ప కాలనీలో ఉన్న సమస్యలను తీరుస్తానని తెలిపారు. అన్ని పథకాలను ఇంటింటికి అందించే పూర్తి బాధ్యత తనదేనని, వచ్చే ఐదు సంవత్సరాలలో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి గ్యారంటీ పథకాలతో పాటు వికారాబాద్ నియోజకవర్గంలో అవసరం మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. వికారాబాద్ జిల్లాను మూడు వేల కోట్లతో అభివృద్ధి ప్రస్తానని, ముందుగా పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి రహదారులతో పాటు ప్రాణహిత చేవెళ్ల, పాలమూరు – రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేస్తానని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు అనంతగిరి గుట్టను ఈకో టూరిజం క్రింద 200 కోట్ల నిధులతో అభివృద్ధి పరస్థానన్నారు. ఇప్పటికే కోటిపల్లి ప్రాజెక్టు వద్ద బోటింగ్ సదుపాయం కల్పించి యువతకు ఉపాధి కల్పించడం జరిగిందని, దీనితో పాటు వికారాబాద్ లో టెక్స్ టైల్స్ పార్క్ తీసుకువచ్చి 4,000 మంది మహిళలకు, అలాగే పరిశ్రమలను స్థాపించి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 6 గ్యారంటీలు అందే విధంగా ఒకే ఒక దరఖాస్తును సులువుగా రూపొందించడం జరిగిందన్నారు. దరఖాస్తులో తప్పులు దొరలకుండా నింపాలని సూచించారు. జిల్లాలోని 566 గ్రామ పంచాయతీలు, నాలుగు మున్సిపాలిటీలలో గల 97 వార్డులలో గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఏదైనా కారణం వల్ల గ్రామసభలో దరఖాస్తు చేసుకోకుంటే ఈనెల ఆరవ తేదీ వరకు సంబంధిత మున్సిపల్ లేదా గ్రామపంచాయతీ అధికారులకు దరఖాస్తులను అందజేయొచ్చని తెలిపారు. ఇప్పటికే లబ్ధి పొందుతున్న లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదని సూచించారు. ప్రతి దరఖాస్తుదారుడు తప్పు లేకుండా దరఖాస్తులు చూపిన సమాచారం అందించాలన్నారు. ప్రజాపాలన ఉద్దేశం నిస్సహాయకులకు సహాయం అందించడమేనని, చివరి వరుసలో ఉన్న పేదవారికి సంక్షేమ పథకాలు అందించినప్పుడే ఈ జిల్లా, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్ పర్సన్ లతో కలిసి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం, వార్డ్ కౌన్సిలర్ మురళి లతో పాటు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ కాంగ్రెస్ నూతన ఇంచార్జ్ దీపదాస్‌కు

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్‌కుమార్



దీపదాస్ మున్షీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న వినోద్‌కుమార్

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 02): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నూతన ఇంచార్జ్ దీపదాస్ మున్షీకి ఘట్‌కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్‌కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంచార్జ్‌గా నియమితులైన ఆమె మొదటిసారిగా నగరానికి మంగళవారం రాగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి పొన్నం తరుణ్‌గౌడ్ నేతృత్వంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్‌కుమార్ దీపదాస్ మున్షీని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి అజయ్, భాను, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 2): ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటి పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం బొంరాస్‌పేట్ మండల పరిధిలోని లింగన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన సదస్సును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు పథకాల పట్ల పూర్తి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మహాలక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు 18 సంవత్సరాల నుంచి 57 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండాలన్నారు. ఎలాంటి పింఛన్‌లు పొందకుండా ఉన్న వారు మాత్రమే మహాలక్ష్మీ పథకానికి అర్హులని తెలిపారు. ఆధార్ కార్డును పరిగణలోకి తీసుకొని దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకునే వారికి రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాల్సిన అవసరం లేదని, తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకోవాలన్నారు. సొంత ఇల్లు లేని వారు గృహలక్ష్మీ పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ కృష్ణన్, బొంరాస్‌పేట్ మండల ప్రత్యేకాధికారి రాంరెడ్డి, లింగన్‌పల్లి సర్పంచ్ కాశప్ప, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



లింగన్‌పల్లిలో ప్రజాపాలనలో దరఖాస్తుల ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ సి.నారాయణరెడ్డి

# ప్రజా పాలన దరఖాస్తులకు విశేష స్పందన

## ★ తాసిల్దార్ రమాదేవి



ధరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం.

పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 02): అర్హులైన లబ్ధిదారులు ఆరు గ్యారెంటీలకు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ రమాదేవి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని నిజాంపేట మేడిపల్లి గ్రామంలో సర్పంచ్ సిహెచ్ పెంటమ్మతో కలిసి ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజా పాలన కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని అన్నారు. గ్రామాలలో మహాలక్ష్మి ఉచిత గ్యాస్ తో పాటు రేషన్ కార్డులకు ఎక్కువగా దరఖాస్తులు వస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కృషి రత్న అవార్డు గ్రహీత సిహెచ్ నరసింహ, నాయకులు శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, రాములు, భాస్కర్, శ్రీనివాస్, కృష్ణ, బాలు, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# సేకరించిన వరి ధాన్యాన్ని మిల్లింగ్ చేసి వెంటనే ఎఫ్‌సిఐకి తరలించాలి

## ● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 02): సేకరించిన వరి ధాన్యాన్ని మిల్లింగ్ చేసి వెంటనే ఎఫ్ సి ఐకి తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కష్టం మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)పై సంబంధిత రైస్ మిల్లర్లతో జిల్లా అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైస్ మిల్లర్ల వద్ద ఉన్న మిగులు బియ్యాన్ని వెంటనే ఎఫ్ సిఐకి డెలివరీ చేయాలని సూచించారు. రైస్ మిల్లర్లు వారి వారి కెపాసిటీ ప్రకారం ధాన్యాన్ని మిల్లింగ్ చేసి సీఎంఆర్ కు పెట్టాలని అన్నారు. ప్రస్తుత కాలానికి సంబంధించిన వారిని కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన వెంటనే రైస్ మిల్లర్లు అన్ లోడ్ చేసుకుని ధ్రువీకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న రైస్ మిల్లర్లు



మంగళవారం నాడు దోమ మండల కేంద్రంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సామాజిక తనిఖీ 14వ విడత ప్రజా వేదిక కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులతో కలిసి ఎంపీపీ అనసూయమ్మ పాల్గొన్నారు.
దోమ,మేజర్ న్యూస్ (జనవరి 02):

# దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన యువజన కాంగ్రెస్ నేతలు



దర్గాలో ప్రార్థనలు నిర్వహించిన యువజన కాంగ్రెస్ నేతలు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ ( జనవరి 2): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని బిచ్చాల్ గ్రామంలో షరీఫ్ అర్ఫనలీ దర్గాను యువజన కాంగ్రెస్ నాయకులు మంగళవారం దర్శించుకున్నారు. యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్, నాయకులు బస్వరాజ్, శశాంక్, నవీన్, నాగప్ప తదితరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# గ్యారెంటీ పథకాల అమలుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనకు శ్రీకారం

**- బ్రాహ్మణపల్లి సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 02): ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిలు, ఆరు గ్యారెంటీ పథకాలను పకడ్బందీగా అమలుచేసేందుకే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన గ్రామసభలకు శ్రీకారం చుట్టిందని మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ మండల గౌరవాధ్యక్షులు పులికంటి లక్ష్మయ్య అన్నారు.అన్నివర్గాల ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, పంచాయతి కార్యదర్శి రమేష్‌ల ఆధ్వర్యంలో ప్రజాపాలన గ్రామసభ ఏర్పాటుచేశారు. ఈ గ్రామ సభకు ఏఇఓ రాజేష్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగుల బృందంతో కలిసి తహసీల్దార్ నిరంజన్‌రావు హాజరై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందేశాన్ని ప్రజలకు చదివి వినిపించారు. అనంతరం ప్రజాపాలనలో భాగంగా ప్రజల నుండి దరకాస్తులు స్వీకరించే కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గ్రామసభలో మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పాటు చేయూత పథకానికి ప్రజల నుండి దరకాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా ప్రభుత్వ పథకాలకు దరకాస్తు చేసుకొని లబ్ధిపొందాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతి పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## – నందిగామ ఎంపిపి ప్రియాంకశివశంకర్‌గౌడ్

నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 02): దశాబ్ధ కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు చరమగీతం పాడి అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలను అందించడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నందిగామ మండల పరిషత్ అధ్యక్షరాలు ప్రియాంకశివశంకర్‌గౌడ్ అన్నారు. అన్నివర్గాల ప్రజల అభ్యున్నతిని కాంక్షించి రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన గ్రామసభలకు శ్రీకారం చుట్టిందని, ఈ గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందని ఎంపిపి వివరించారు. నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామంలో మంగళవారం సర్పంచ్ బుయ్యని రజనీత వీరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజాపాలన గ్రామసభ ఏర్పాటుచేశారు. ఈ గ్రామసభకు ఎంపిపి ప్రియాంకగౌడ్ ముఖ్య అతిధిగా హాజరై ప్రజల నుండి దరకాస్తులు స్వీకరించే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రజల ఆధరాభిమానాలతో తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పకడ్భందీ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజా పాలన



గ్రామసభలు ఈనెల 6వ తేది వరకు కొనసాగుతున్నందున ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినీయోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ శాఖల అధికారులు గొర్లపల్లి అశోక్, మొగిలిగిద్ద మధు, గుండాల శోభారాణి, గుండాల కవిత, సాములయ్య, దేవప్ప, నర్సింహ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో శ్రీనివాస్



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 02) : ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో తేజ్‌సింగ్ అన్నారు. మంగళవారం మండలంలోని బండలేమూర్, చెన్నారెడ్డి గూడ, తిప్పాయిగూడ గ్రామాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమానికి వారు హజరై మాట్లాడారు. ప్రభుత్వం అభయహస్తం ఆరు గ్యారంటీల పథకాన్ని పక్కాగా అమలు చేసేందుకు లబ్ధిదారుల వివరాలను గ్రామసభల ద్వారా దరఖాస్తు



రూపంలో స్వీకరించి లబ్ది చేకూర్చేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తులను ఈ నెల 6వ తేదీ వరకు స్వీకరించడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మంగశ్రీనివాస్, చివిరాల పాండు, ఎంపీటీసీలు మధుసూదన్ రెడ్డి, పెసరిగాయల సుకన్య శేఖర్ రెడ్డి, పరంగ, పిఏసిఎస్ డైరెక్టర్ జనిగె వెంకటేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# బైరాగిగూడ నుంచి నార్సింగికి వెళ్లే రహదారి సమస్యలను పరిష్కరించాలి : కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్




గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 02) : బైరాగిగూడ నుంచి నార్సింగికి వెళ్లే ప్రధాన రహదారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్రను కాంగ్రెస్ పార్టీ నాయకులు భోగాల శ్రీనివాస్ కోరారు. మంగళవారం ఈ మేరకు కమిషనర్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా భోగాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత రెండు రోజుల క్రితం ఆర్మీ అధికారులు బైరాగిగూడ నుంచి నార్సింగికి వెళ్లే ప్రధాన రహదారిని మూసి వేయనున్నట్లు తెలిపారు. ఈ రహదారి మూసివేసినట్లయితే ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు గురవుతారని ఆర్మీ అధికారులకు విన్నవించగా వారు తమ ఉన్నతాధికారులకు సమస్యను తెలుపాలని సూచించారు. దీంతో ఈ విషయాన్ని బీజేఎంసీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆర్మీ అధికారులతో చర్చించి బైరాగిగూడ నుంచి నార్సింగికి వెళ్లే ప్రధాన రోడ్డు సమస్యలు పరిష్కరిస్తానని మంగళహారం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దప్పు నవీన్‌కుమార్, తలారి ప్రేమ్‌కుమార్, కొరివి గణేష్, శంకర్, కట్ట విష్ణు, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరు ప్రజాపాలన సద్వినియోగం చేసుకోవాలి



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 02): తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొవాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని 15వ వార్డు కమ్యూనిటి హాల్‌లో ఏర్పాటుచేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పాల్గుణ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్‌లోని అభయ హస్తం కింద అన్ని వార్డులలో 5 గ్యారెంటీల పథకం కోరకు 856, ఇతర అవసరాలకు 471, మొత్తం 1327 ధరఖాస్తులను పెట్టుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, డిఈ. దివ్యజ్యోతి, ఎఈఈ సాయి మౌనిక, మేనేజర్ బిఎన్‌కె రమేష్, కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి, వసంతరావు, పద్మరావు, నవీన్, కావ్య శ్రీరాములు, శైలజ, ఎంపిపి మల్లేషం, హనుమాన్‌నగర్ కాలనీ ప్రసిడెంట్ విష్ణువర్ధన్‌రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 2) ః ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆలూరు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు కృష్ణకుమార్‌గౌడ్ కుటుంబాన్ని మంగళవారం చేవెళ్ల ఎంఈవో అక్బర్‌తో పాటు చేవెళ్ల రెసిడెన్సీ టీచర్స్ సంఘం ప్రతినిధులు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఖాజాపాషా, రాజు, అరుణ్‌కుమార్, అక్బర్, సత్తయ్యగౌడ్, జనార్ధన్, రాజశేఖర్, సంతోష్, ఆనంద్ పాల్గొన్నారు.

## క్షతగాత్రుడికి ఎమ్మెల్యే కసిరెడ్డి పరామర్శ – ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 02): మాడ్గుల మండలం నల్లజెర్వు గ్రామానికి చెందిన వడ్డేపల్లి జంగయ్యగౌడ్ ఈనెల 1న మధ్యాహ్నం గ్రామసమీపంలోని తన వ్యవసాయపొలంలో పనిచేసుకుంటుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్ తగిలి కిందపడిపోగా వెంటనే కుటుంబీకులతో కలిసి హైద్రాబాద్‌లోని ఎల్‌బినగర్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి నవీన్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంగళవారం ఎల్‌బినగర్ ఆసుపత్రికి చేరుకొని క్షతగాత్రుడు జంగయ్యగౌడ్‌ను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని నవీన్‌గౌడ్ వివరించారు. అనంతరం బాధితుడి కుటుంబసభ్యులను అధైర్యపడొద్దని, అండగా తామున్నమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి భరోసా కల్పించినట్లు నవీన్‌గౌడ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు ఉన్నట్లు ఆయన తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ఆర్థిక కార్యదర్శి శ్రీదేవి



ప్రజాపాలనలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న
రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ఆర్థిక కార్యదర్శి శ్రీదేవి

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 2): తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన అభయ హస్తం ఆరు గ్యారంటీ పథకాలను అర్హులైన లబ్ధిదారుల సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ఆర్థిక కార్యదర్శి శ్రీదేవి అన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డితో కలిసి మంగళవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు శాంతినగర్‌లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల్లో అవసరమైన వాటిని గుర్తించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు పథకాల పట్ల పూర్తి అవగాహన కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మహాలక్ష్మి పథకానికి 18 సంవత్సరాల నుంచి 57 సంవత్సరాలలోపు కలిగిన లబ్ధిదారులు మాత్రమే అర్హులు అన్నారు. ఆధార్ కార్డును పరిగణలోకి తీసుకొని దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాల్సిన అవసరం లేదని, తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సొంత ఇల్లు లేని వారు గృహజ్యోతి పథకం కింద దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం ప్రజాపాలన కార్యక్రమం దగ్గర ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించి ఏఏ మందులు అందుబాటులో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు పేదల తిరుపతిగా పేరొందిన శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్, కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ ఆథారిటీ స్పెషల్ ఆఫీసర్ కుంచాల వెంకట్‌రెడ్డి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శేఖర్, డీఆర్‌డీవో పీడీ కృష్ణన్, కొడంగల్ మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎస్సై భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**ఆర్థిక కార్యదర్శికి వినతి పత్రం అందించిన అర్చకులు**

అర్చకుల సమస్యలపై దూప దీప నైవేద్య అర్చకులు రాష్ట్ర వాణిజ్య పన్నుల ఆర్థిక కార్యదర్శి శ్రీదేవికి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు లోకూర్తి జయతీర్థచారి వినతి పత్రం అందించారు. శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన ఆమెకు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. అర్చకులకు హెల్త్ కార్డులు, అర్చక వెల్ఫేర్ ఫండ్ గ్రాంటు వర్తింప జేయాలన్నారు. గుర్తింపు కార్డులు అందిస్తూ డబుల్ బెడ్ రూం ఇళ్లు, సొంత స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో అర్చక సంఘం నాయకులు, అర్చకులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కార్యదర్శి
శ్రీదేవి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

# కార్మిక శిక్షణ తరగతులను

## సద్వినియోగం చేసుకోవాలి

### జన్ సాహస్ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్



శిక్షణ పొందుతున్న కార్మికులకు ట్రైనింగ్ కిట్స్ పంపిణీ చేస్తున్న జిల్లా కో ఆర్డినేటర్
ప్రకాష్ కుమార్, న్యాక్ ట్రైనీ ఇంచార్జి ప్రసాద్

పరిగి మేజర్ న్యూస్ (జనవరి 02): భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికుల కోసం న్యాక్ వారిచే నిర్వహిస్తున్న కార్మిక శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జన్ సాహస్ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్ అన్నారు. పరిగి పట్టణంలోనీ ఎంపిడిఓ ఆవరణలో జన్ సహస్ మరియు అంకిత స్వచ్ఛంధ సంస్థ అధ్వర్యంలో న్యాక్ (ఎన్ఏసి) వారిచే నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మికులకు 15 రోజుల ఉచిత లేబర్ ట్రైనింగ్ కార్యక్రమానికి హాజరై శిక్షణ పొందుతున్న కార్మికులకు ట్రైనీ ఇంచార్జ్ ప్రసాద్ తో కలిసి కార్మికులకు ట్రైనింగ్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... లేబర్ కార్డు కలిగిన కార్మికులు శిక్షణ పొందడం ద్వారా నైపుణ్యం పెంపొందించు కోవచ్చన్నారు. శిక్షణ ఇస్తూ శిక్షణ కాలంలో రూ.300 ఇవ్వడం, మధ్యాహ్న భోజనం వసతి కూడా కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం న్యాక్ సంస్థ నుండి సర్టిఫికెట్ కూడా అందజేస్తారని తెలిపారు. భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న ప్రతి ఒక్కరూ లేబర్ కార్డు పొందాలని కార్డు పొందడం ద్వారా ఇన్సూరెన్స్‌తో పాటు ఇతర సంక్షేమ పథకాలు కూడా లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాక్ ట్రైనీ ఇంచార్జి ప్రసాద్, న్యాక్ సీనియర్ ట్రైనీ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమానికి హాజరైన కార్మికులు

## జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ కార్యాలయంలో...

# నూతన సంవత్సర వేడుకలు

### పాల్గొన్న డిఎం హెచ్ఓ డా. టి.రఘు నాథ స్వామి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 02): జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకలలో డిఎం హెచ్ఓ డాక్టర్. రఘు నాథ స్వామి పాల్గొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం అంతైపల్లిలోనిజిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయము సందడి సందడి గా కనిపించింది, జిల్లా అధికారి డా. రఘునాథ స్వామికి ప్రొగ్రామ్ అధికారులు, మినిస్టీరియల్ ఉద్యోగులు, డెమో - రిపోర్టింగ్ ఉద్యోగులు, ఎం.ఎచ్.ఎం ఉద్యోగులు, నాలుగో తరగతి ఉద్యోగులు పుష్పగుచ్చాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. తనను కలిసి శుభాకాంక్షలు తెలిపిన అధికారులు - ఉద్యోగులతో కలసి డా. రఘునాథ స్వామి కేక్ కట్‌చేసి అధికారులు మరియు ఉద్యోగుల అంకితభావానికి, కృషికి మరియు సహకార స్ఫూర్తికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రాం అధికారులు డా. సంధ్య రాణి, డా. గీత ప్రసాద్, డా. సరస్వతి, డా పద్మావతి, డిస్ట్రిక్ట్ మాస్ మీడియా అధికారి అంజయ్య, శేష పద్మ,ఏమో సత్యం,కార్యాలయ సూపరింటెండెంట్లు పాలుభై ఈశ్వర్, శ్రీనివాస్, మినిస్టీరియల్ ఉద్యోగులు శేష సాయి గిరి కాంత్, అనిత, అన్నపూర్ణ, పద్మ, అనిల్, రాంరెడ్డి, జేమ్స్ దాస్, విజయ్, ఉమాపతి, శ్రీనివాస్,అక్షయ్, చందు, మంజుల రెడ్డి, నాగరాజు, నాగ లక్ష్మి, నాలుగోవ తరగతి ఉద్యోగులు బాలాజీ, సత్యనారాయణ, షమ్మీ, అమరేశ్వరి, సరోజినియమ్మ, సత్తార్, గణేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల

# దరఖాస్తు గడువు పొడిగింపు

### జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి యన్. మల్లేశం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (జనవరి02): పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తు కొరకు గడువును పొడిగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి యన్. మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి గానూ జిల్లాలోని వివిధ ప్రైవేటు, ప్రభుత్వ కళాశాలల్లో వివిధ కోర్సులలో విద్యనభ్యసిస్తున్న అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థులు (ఫ్రెష్ మరియు రెన్యువల్) కు గానూ పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోనుటకు జనవరి 31 వరకు పొడిగించడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థుల ఉపకారవేతనాల నమోదు ప్రక్రియ పోస్ట్ మెట్రిక్ (ఫ్రెష్ మరియు రెన్యువల్) కోసం ఈ-పాస్ వెబ్ సైట్ హెచ్‌టిటిపి://టిఈఎల్ఎఎన్‌జిఎఎన్ఎఈపిఎఎస్ఎస్.సిజిజి.జిఓఎ.ఐఎన్ నందు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. అదే విధంగా పెండింగ్ లో ఉన్న 2022-23 మరియు 2023-24 విద్యా సంవత్సరముల పోస్ట్ మెట్రిక్ హార్డ్ కాపీలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వికారాబాద్ జిల్లా కార్యాలయంలో త్వరగా సమర్పించాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డిని కలిసి

# న్యూ ఇయర్ విషేస్ తెలిపిన

## మైన్స్ ఎడి శామ్యూల్ జాకాబ్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (జనవరి 02): నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం నగరంలోని జడ్పీ చైర్‌పర్సన్ నివాసంలో గనులు, భూగర్భ వనరుల శాఖ తాండూరు ఏడీ శామ్యూల్ జాకాబ్ జడ్పీ చైర్ పర్సన్ సునీతారెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కొడంగల్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు

# సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి

### యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 2): కొడంగల్ నియోజవకర్గ ప్రజల ఆదరభిమానాలతో ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుపొందిన రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని యువజన కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బంటు రాజగోపాల్ తదితరులు అన్నారు. కొడంగల్‌ను అన్నీ రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ ఆథారిటీ (కడా)ను ఏర్పాటు చేయడంతో మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. కడా ఏర్పాటుతో ఈ ప్రాంతం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందన్నారు. కొడంగల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు, గ్రామాలు, మున్సిపాలిటిల్లో మౌలిక వసతుల కల్పన, సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ, తాగునీటి సరఫరా, విద్యుదీకరణ, యువతకు ఉపాధి అవకాశాల కోసం స్కిల్ యూనివర్సిటి ఏర్పాటు, విద్య, వైద్యం, సహజ వనరుల సద్వినియోగం, భూగర్భజలాల అభివృద్ధి, వ్యవసాయ అభివృద్ధికి జల సంరక్షణ చర్యలు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక ఆథారిటీ దోహదపడుతుంద న్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అయోధ్య రామయ్య అక్షింతలు అందజేత



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 02): అయోధ్య రామ మందిర నిర్మాణం అనంతరం ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఆలయ మందిరంలో కొలువుదీరిన శ్రీరాముల వారి అక్షింతలను ప్రజలకు చేరవేసేందుకు మణికొండ మున్సిపాలిటీలోని 19వ వార్డులోని, కెపిఆర్ కాలనీ మణికొండ గార్డెన్స్‌లో రాముల వారి భక్తులకు ఇంటింటికి తిరిగి అక్షింతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, రవీందర్‌రెడ్డి, లక్ష్మీశ్రీ, విజయలక్ష్మీ, రాజేంద్రప్రసాద్, అందె లక్ష్మణ్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## 5వ వార్డులో ప్రజాపాలన



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 02): ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని 5వ వార్డు లాలమ్మగార్డెన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ మీనా ముత్యాలు పాల్గొని ప్రారంభించారు. వార్డులోని ప్రతి ఒక్కరు ప్రజాపాలనకు దరఖాస్తులు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి శ్రీనివాస్‌గౌడ్, రాజశేఖర్, స్వప్న, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రిని కలిసిన కస్తూరి నరేందర్..



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 02): తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను తన నివాసంలో మణికొండ మున్సిపల్ చైర్మన్, రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కస్తూరి నరేందర్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన జగదీశ్వర్ గౌడ్

మాదాపూర్,మేజర్ న్యూస్ : 2024నూతన సంవత్సరం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ మంగళవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన టీజీవో నాయకులు

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):టీజీవో హైదరాబాద్ జిల్లా నాయకులు రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇంఛార్జి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## కేటీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వీరేష్



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 02) : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మంగళవారం తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ నియోజకవర్గ యువజన విభాగం ప్రచార కార్యదర్శి, నోముల వార్డు సభ్యులు చింతకింది వీరేష్ ముదిరాజ్ కలిసి శాలువతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసి కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపాలని కేటీఆర్ సూచించినట్లు వీరేష్ ముదిరాజ్ తెలిపారు.

## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 02) : ప్రజలు ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అన్నారు. మంగళవారం 13 వ వార్డు కార్పొరేటర్ రావులకోళ్ల మాలతీ, 14 వ వార్డు కార్పొరేటర్ ఆసియాఖాజాల అధ్యక్షతన ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బీ.శరత్‌చంద్ర, ఆర్.శివానంద్, జీ.యాదయ్య, వీ.వేణుగోపాల్‌రెడ్డి, వీ.రాజ్‌కుమార్, ఎన్.నిర్మల, ఎస్.శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

### బీజేఎంసీలో ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి : మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 02) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేయడం జరుగుతుందని మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అన్నారు. మంగళవారం కిస్మత్‌పూర్ ఓల్డ్ విలేజ్‌లోని 2 బీహెచ్‌కే డబుల్ బెడ్‌రూం, బాబమ్మ కాలనీలోని ధోబీఘాట్ అలీవేషన్, కిస్మత్‌పూర్‌లోని సర్వే నెంబర్ 111 లోని మల్లన్న దేవాలయం గురించి, పలు ఇతర సమస్యలను ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు ఆర్డీవోకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అస్లాంబిన్ అబ్దుల్లా, సీనియర్ నాయకులు, గోకరి సురేష్‌గౌడ్, సంగారెడ్డి, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 02) : ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ కౌన్సిలర్ లక్ష్మీ ప్రవలిక కిరణ్

# సన్మానాలు ముగిశాయి..

## ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించిన ఎమ్మెల్యే కసిరెడ్డి

★నేడు మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాల ప్రజాపాలన గ్రామసభలకు హాజరు

★నర్సాయపల్లిలో ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్ర. కార్యదర్శి ఆధ్వర్యంలో కార్యకర్తలతో ముఖాముఖి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 02): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందిన కసిరెడ్డి నారాయణరెడ్డిపై ఎనలేని అభిమానం చూపుతూ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కసిరెడ్డి అభిమానులు గత నెలరోజులుగా సత్కార కార్యక్రమాలు చేపట్టారు. కాగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గతనెల 28 నుండి ప్రజాపాలన గ్రామసభలకు శ్రీకారం చుట్టి ప్రజా సమస్యల గుర్తింపు, అర్హులైనవారికి సంక్షేమ పథకాలు అందించేందుకు ఈనెల 6వ తేది వరకు ప్రజల నుండి దరకాస్తులు స్వీకరిస్తున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఇక సన్మానాలు చాలు.. న్యాయబద్ధమైన ప్రజాసమస్యలుంటే చెప్పండి ప్రభుత్వ సహకారంతో పరిష్కారానికి కృషిచేస్తానంటూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి ఆయనను సత్కరించేందుకు వచ్చినవారితో తెలిపినట్లు సమాచారం. జిల్లాలో అత్యంత వెనుకబడ్డ మండలంగా గుర్తించబడ్డ మాడ్గుల మండలంలో గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా ఇప్పటికే మారుమూల గ్రామాలు, తాండాలకు సరైన రహదారి వసతి లేకపోగా ఎన్నికల నోటిఫికేషన్‌కు కొద్దిరోజుల ముందు అప్పటి ఎమ్మెల్యే ఆదరబాదరగా వివిధ గ్రామాలు, తాండాల రహదారులను బిటిగా మార్చేందుకు శంఖుస్థాపనలు చేసినప్పటికి ఎక్కడ కూడ రవ్వంత పని ప్రారంభించబడలేదని మండల ప్రజలు పేర్కొంటున్నారు. అదే విధంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం 2014లో జరిగిన ఎన్నికల్లో కల్వకుర్తి నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి మాడ్గుల మండలంలోని కలకొండ, బ్రాహ్మణపల్లితో పాటు అందుగుల గ్రామాల్లో రైతులు, విద్యుత్ వినియోగదారుల ప్రయోజనార్థం 33/11కెవి విద్యుత్ ఉపకేంద్రాలను మంజూరుకు కృషిచేసి వాటి నిర్మాణాలకు స్థలపరిశీలన సైతం పూర్తిచేసినప్పటికి తదనంతరం జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ గెలుపొందగా అందుగుల మినహా కలకొండ, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణాలకు మోక్షం లేక ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారయ్యాయి. ఈరెండు గ్రామాల పరిధిలో విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణానికి గత ఎమ్మెల్యే మరోమారు శంఖుస్థాపన సైతం చేసినప్పటికి అట్టి స్థలాల్లో కంపచెట్లు దర్శనమిస్తూ గత పాలకుల పనితీరును వెక్కిరిస్తున్నట్లు స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. గత ఐదేండ్ల కాలంగా మండలంలో నెలకొన్న పలు ప్రజాసమస్యలను మండల సర్వసభ్య సమావేశాల్లో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ప్రస్తావించి పరిష్కారానికి తీర్మాణాలు సైతం చేసినప్పటికి పట్టించుకునేవారు కరువై అట్టి తీర్మాణాలు జమ్మికింది రాతలుగానే మిగిలిపోవడంతో జనరల్‌బాడీ మీటింగ్ అంటే గంటల తరబడి కాలయాపన తప్ప దానితో ఎలాంటి ప్రయోజనం ఉండదని మండలంలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు హాజరుకావడమే మానుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కాగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో తనకు మెజార్టీనిచ్చి గెలిపించిన మాడ్గుల మండల అభివృద్ధి, నెలకొన్న ప్రజాసమస్యల పరిష్కారానికి నూతన ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రత్యేకచొరవ చూపనున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా మొన్నటివరకు పార్ట శ్రేణులచే సత్కార కార్యక్రమాలకే పరిమితమైన నూతన ఎమ్మెల్యే ఇకనుండి సత్కార కార్యక్రమాలకు పుల్‌స్టాప్ పెట్టి స్థానికంగా తిష్టవేసిన సమస్యలపై ప్రత్యేక చొరవచూపుతారని మాడ్గుల మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 2 : కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాద్లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ ఎంపిటిసి గుర్రం కేశవులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేనుశాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న అభయహస్తం ప్రజాపాలన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలు అందే విధంగా చూడాలని ఎమ్మెల్యేను కోరినట్లు కేశవులు తెలిపారు. అదేవిధంగా ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృాఎద్ధికి కృాఎషి చేయాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

# ఆరు గ్యారెంటీలపై ఎలాంటి అపోహాలు వద్దు

## పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



ధరఖాస్తులను స్వీకరిస్తున్న దృశ్యం

చౌడాపూర్ మేజర్ న్యూస్(జనవరి 02): కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీ లపై ఎలాంటి అపోహాలు పడోద్దని పక్కాగా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం చౌడాపూర్ మండల పరిధిలోని విఠలాపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజలతో దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం చౌడాపూర్ మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ ప్రభులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. వీరాపూర్ కన్మన్ కాల్వ గ్రామలలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామస్తులచే దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలపై ఎలాంటి అపోహలు



పడవద్దని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెల రోజులు కూడా పూర్తి చేసుకోలేదని అప్పుడే బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలు ఇచ్చిన తీర్పును జీర్ణించుకోలేక ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని దాంట్లో భాగంగానే సోషల్ మీడియాలో వారి ఇష్ట రీతిగా ప్రచారం చేస్తున్నారని ఎంత దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని అన్నారు.

9 ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో తెలంగాణను మరింత అభివృద్ధి చేసి చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ఉమేష్ కుమార్,ఎంపీపీ సత్య హరిచంద్ర, సర్పంచ్ సువర్ణ మల్లేష్,శ్రీనివాస్ రెడ్డి,నీరజ వీర సింహారెడ్డి, జనార్దన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివరాం నాయక్, ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్, సలీం, చాకల్ పల్లి శేఖర్, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఆయా గ్రామాల ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, ప్రజలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో... ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## జిల్లా టీఎన్జీవో'స్ అధ్యక్షుడు రవి ప్రకాష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 02): జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళ వారం నూతన సంవత్సర వేడుకలు టీఎన్జీవోలు ఘనంగా జరుపుకున్నారు. టిఎన్జీవో' స్ అధ్యక్షుడు రవి ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రఘు నాథ స్వామి, తో కలిసి కేక్ కట్చేసి ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో అం దరికి మంచి జరగాలని, ఉద్యోగులందరికీ సంపూర్ణ ఆరోగ్యం, సంతోషం, విజయాలను అందించాలని రవి ప్రకాష్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ...జనవరి 5 లోపే జీతం సరైన సమయానికి ఇచ్చి ఉద్యోగుల్ని సంతోషపరిచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు వేయాలని సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కేవలం జనవరి నెలకే పరిమితం కాకుండా.. ఇలా ప్రతి నెలా 5 లోపే జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. మరియు ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి త్వరలో చిరకాల సమస్యలు పెండింగ్ బిల్లులు , నూతన పి. అర్. సి, సి. పి. స్ రద్దు వంటి అంశాలు త్వరలో పరిష్కరించాలని కారుతూ ఉద్యోగులు కూడా అప్రమత్తంగా పని చేయాలని తెలిపారు. తదుపరి, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అన్ని కార్యాలయములు తిరుగుతూ అదనపు కలెక్టర్ శ్రీ అభిషేకిక్ ఆగతస్య ఐ.ఏ.స్ ని కలిశారు. మరియు వివిధ జిల్లా అధికారులకి మరియు ఉద్యోగులని కలిసి కేక్ అందచేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



కేంద్ర సంగం కార్యవర్గ సభ్యులు పలుబై ఈశ్వర్ , కార్యదర్శి భరత్,అసోసియేట్ ప్రెసిడెంట్ శామ్యూల్ పాల్ , కోశాధికారి శేష సాయి గిరి కాంత్, ఉమెన్స్ ప్రెసిడెంట్ శ్రీదేవి,జాయింట్ సెక్రటరీ శ్రీ చాంద్, వమ్మెన్స్ సెక్రటరీ పారిజాతం ఆఫీస్ సెక్రటరీ పద్మ ఇసి సభ్యులు అన్నపూర్ణ, పంచాయత్ కార్యదర్శుల శాఖ అధ్యక్షులు భాస్కర్, మేడ్చల్ యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్ , మల్కాజ్గిరి యూనిట్ కోశాధికారిని శ్రీమతి అరుణ ,కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు జేమ్స్ దాస్ , ఫోరం అధ్యక్షులు రాంరెడ్డి , అనిత , శ్రీనివాస్,అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న అధికారులు

# అభయహస్తం పథకాలకు దరఖాస్తుల స్వీకరణ



అన్నారంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 2): మండల పరిధిలోని అన్నారం గ్రామంలో మంగళవారం అధికారులు ప్రజాపాలన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, సర్పంచ్ టి. అనితాపకీరప్ప మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు అభయహస్తం ఆరు గ్యారంటి పథకాల ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొడంగల్ తహసీల్దార్ బి. విజయ్‌కుమార్ మాట్లాడుతూ కొడంగల్ మండలంలో ప్రజాపాలన సదస్సుల ద్వారా అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, నాయకులు దీపక్‌కుమార్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన నిర్వహణ తీరును పరిశీలించిన

## జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న దృశ్యం.



షామిర్ పేట్, మేజర్ న్యూస్ (జనవరి 02): అభయహస్తం 6 గ్యారంటీ పథకాల ద్వారా అమలు చేయనున్న సంక్షేమ పథకాలను పేదలు లబ్ధి పొందేందుకు చేపట్టి న ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమమును సద్వినియో గం చేసుకోవాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, తెలిపారు. మంగళవారం మూడు చింతల పల్లి మండలం లోని కొల్తూరు, నారాయణ పూర్, ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమమును అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియం చేసుకోవాలని ఆయన తెలిపారు. రేషన్ కార్డు లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. దరఖాస్తు ఫారాలను తప్పులు లేకుండా నింపి అధికారులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు విశేష స్పందన



ప్రజా పాలన దరిఖాస్తులను స్వీకరిస్తున్న దృశ్యం

దోమ, మేజర్ న్యూస్ (జనవరి 02): ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన కార్యక్రమం దోమ మండలంలో ప్రజలు నుంచి విశేష స్పందన వస్తుంది. మంగళవారం వరకు మండల పరిధిలోని 26 గ్రామ పంచాయతీలకు గాను మొత్తం 9410 దరఖాస్తులు తీసుకోబడ్డాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపిపి అనసూయ, ఎంపీడీవో జయరాంతోకలిసి లింగన్ పల్లి గుడుగొన్పల్లి దోర్నాలపల్లి, వివిధ గ్రామాలలో సర్పంచులు యాదయ్య సాగర్, అమృతమ్మ ఆంజనేయులు, బల్ల రాణి వెంకటయ్యతో కలిసి పాల్గొన్నారు. మండల ప్రత్యేక అధికారులు గౌరవ తాహసిల్దార్ పురుషోత్తం, ఎంపీ ఓ సోమలింగం, ఏవో, కార్యదర్శులు వారి సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీపీ అనసూయ తెలిపారు.



# నక్క ప్రభాకర్ గౌడ్‌ను కలిసిన కీసరగుట్ట ధర్మకర్తలు



కీసర, మేజర్ న్యూస్ (జనవరి 02):
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ ను కీసర శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ రమేష్, ధర్మకర్తలు,బోర్డు సభ్యులు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలోకీసరగుట్ట ఫౌండర్ ట్రస్ట్ సభ్యుడు తాటాకం నాగలింగం శర్మ, కాంగ్రెస్ నాయకులు విజయ్ రెడ్డి, జూపల్లి రవి పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్‌ల వద్దకు బారులు తీరిన వాహనదారులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 02): కేంద్రం మోటారు వాహనాల చట్టం సవరణను నిరసిస్తూ తెలంగాణలో పెట్రోల్ ఆయిల్ ట్యాంకర్లు యజమానులు ధర్నా చేపట్టారు. దీంతో మంగళవారం కొన్ని చోట్ల పెట్రోల్ బంకులలో నోస్టాక్ బోర్డులు దర్శనం ఇచ్చాయి. దీంతో పెట్రోల్ ఉన్న బంకుల ఎదుట వాహనదారులు బారులు తీరారు. మూడు రోజుల వరకు బంక్‌లలో స్టాక్ రాదని సామాజిక మాద్యమాలలో సమాచారం చక్కర్లు కొట్టడంతో కందుకూరులో పెట్రోల్, డీజిల్ కోసం వాహనదారులు, రైతులు క్యాన్లతో క్యూ కట్టారు. మండల పరిధిలో ఉన్న 5 పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరారు. పెట్రోల్ ఆయిల్ ట్యాంకర్లు యజమానులు ధర్నా విరమించినట్లు వార్తలు రావడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# విద్యార్థులకు ప్రత్యేక బస్సులు నడపాలి

## -ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బర్ల శ్రీకాంత్



చేవెళ్ల బస్టాండ్ కంట్రోలర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 2) ః విద్యార్థులకు ప్రత్యేక బస్సులు నడపాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బర్ల శ్రీకాంత్ అన్నారు. మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) వికారాబాద్ డిపో చేవెళ్ల బస్టాండ్ కంట్రోలర్‌కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈసందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ.... కొత్త ప్రభుత్వం అవసరాల కొరకు స్వార్థం కొరకు కేటాయించిన స్కీంల కారణంగా సామన్య ప్రజలు విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. చేవెళ్ల చుట్టుముట్టు గ్రామాల నుంచి అనేక మంది విద్యార్థులు వేలాదిగా చదువుకోవడానికి వస్తుంటారని, నెలల వారిగా ఆర్టీసీ డిపార్ట్‌మెంట్‌కి బస్సు పాసుల డబ్బులను చెల్లించినప్పటికి విద్యార్థులు అధిక సంఖ్య బస్సుల్లో ఉండటం వల్ల ఎక్కలేని పరిస్థితి ఉందన్నారు. విద్యార్థులు రాత్రులు కూడా బస్సుల కోసం ఎదురుచూస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విద్యార్థుల కోసం ఉదయం, సాయంత్రం ప్రత్యేక బస్సులను విద్యార్థులకు మాత్రమే కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున్న విద్యార్థులు రోడ్డెక్కే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల నగర కార్యదర్శి మహిపాల్, ఉదయ్, సాయి, అరవింద్, విద్యార్థి నాయకులు తదితరులు ఉన్నారు.

# నీరటి వాసును ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నీరటి వాసును అభినందిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జనవరి 02):

షాద్‌నగర్ పట్టణం పటేల్‌రోడ్డుకు చెందిన నీరటి వాసును షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆశీర్వదించారు. నీరటి వాసు జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండునూరేళ్లు సుఖసంతోషాల మధ్య జీవించడంతోపాటు ప్రజలకు తనవంతుగా సహాయ సహకారాలు అందజేస్తూ రాజకీయాల్లో సైతం రాణించాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం పట్టణంలోని శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప మందిరంలో నిర్వహించిన అయ్యప్ప పూజల్లో ఎమ్మెల్యేతో కలిసి నీరటి వాసు పాల్గొని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బస్వమప్ప, నల్లమోని శ్రీధర్, అందె మోహన్, జగదీశప్ప, బచ్చలి నరేష్, రాజు, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# 'అన్న'లా ఉండి అభివృద్ధి చేస్తాం...

- ముున్ముందు 3 వేల కోట్లతో అభివృద్ధి..
- ప్రాణహిత చేవెళ్ల, పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లా ప్రజలకు సాగు, త్రాగునీరు అందింస్తాం..
- త్వరలో 6 గ్యారంటీలు అమలు
- రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్‌గడ్డం ప్రసాద్ కుమార్



కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 02)ః వచ్చే ఐదు సంవత్సరాలలో మూడు వేల కోట్ల రూపాయల నిధులతో వికారాబాద్ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ భవనములో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా జిల్లా అన్ని రంగాలలో వెనుకబడిపోయిందని, రాబోవు రోజులలో నియోజకవర్గ ప్రజలందరికీ అన్నలా ఉండి జిల్లాను అభివృద్ధి పరుస్తానని తెలిపారు. ప్రాణహిత చేవెళ్ల, పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు గత పాలకులు అన్యాయం చేశారని, ఈ ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లా ప్రజలకు సాగు, త్రాగునీరు అందించే దిశగా ముందుకు వెళ్తామన్నారు. జిల్లాలోని పంచాయతీరాజ్, రోడ్లు మరియు భవనాల రహదారులన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయని రోడ్ల నిర్మాణం కోసం రూ. 300 కోట్ల నిధులను మంజూరు చేయించి అభివృద్ధి పరుస్తామని తెలిపారు. గత పది సంవత్సరాలుగా ప్రజలకు రేషన్ కార్డులు అందలేదని, దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ముందుగా రేషన్ కార్డులు అందజేస్తామని తెలియజేశారు. రేషన్ కార్డుల తర్వాత ఎన్నికలకు ముందు చెప్పినట్లు 6 గ్యారంటీలను అమలుపరుస్తామని అన్నారు. గత ప్రభుత్వం అప్పులు చేసి రాష్ట్ర ప్రజలపై భారం మోపిందని, వీటన్నింటినీ అధిగమించి ప్రతి ఇంటికి ఆరు గ్యారంటీలను అందజేస్తామని, రెండు లక్షల రూపాయల రుణమాఫీని కూడా అమలుపరస్తామని అన్నారు. ఆరు గ్యారంటీల అమలులో అధికారులు అవినీతికి పాల్పడితే తీవ్ర చర్యలలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా అర్హులైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు లక్ష నూట పదహారు రూపాయల చెక్కులను అందజేశారు. ఎన్నికలకు ముందు మంజూరైన నిధుల చెక్కులు ల్యాబ్స్ కాకుండా, లబ్ధిదారులకు లాభం చేకూరాలనే ఉద్దేశంతో చెక్కులను అందించడం జరుగుతుందని, రాబోవు రోజులలో ఇట్టి డబ్బులతో పాటు ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం, ఎంపీపీ చంద్రకళ, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, వికారాబాద్ నియోజకవర్గ ఎంపీపీలు, సర్పంచులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న లబ్ధిదారులు

# అభయ హస్తం, ప్రజా పాలనను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 02)ః అర్హులైన వారికి ఆరు గ్యారంటీల ద్వారా లబ్ది చేకూరుస్తూ, ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపినారు. ప్రజాపాలన నాల్గవ రోజైన మంగళవారం నాడు తూముకుంట మున్సిపాలిటీ లోని వార్డ్ నెంబర్ 6 దేవర యంజాల్ లోని 13 వ వార్డ్ లో లో కొనసాగుతున్న. ప్రజాపాలన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వార్డులో కొనసాగుతున్న ప్రజా పాలన సభలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రజల సౌలభ్యం కోసం ఎన్ని కౌంటర్లను ఏర్పాటు చేశారు, దరఖాస్తులను అందుబాటులో ఉంచారా, దరఖాస్తులు నింపేందుకు వాలంటీర్లు, సిబ్బంది ప్రజలకు సహకారం అందిస్తున్నారా, తాగునీరు, కూర్చునేందుకు కుర్చీలు వంటి తగిన సదుపాయాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయా వంటి అంశాలను పరిశీలించారు. ఇప్పటివరకు స్వీకరించిన దరఖాస్తులు ఎన్ని, ఎక్కువగా ప్రజలు ఏ పథకం కోసం దరఖాస్తు చేస్తున్నారనే వివరాల గురించి అధికారులను ఆరా తీశారు. దరఖాస్తుఫారంలో నిర్దేశించిన వివిధ పథకాలతో పాటు ఇతర అంశాలపై కూడా ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ గౌతమ్, అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్, మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపల్ వార్డుల్లో డిసెంబర్ 28నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రజా పాలన కార్యక్రమం సాగుతుందని, గ్రామ, వార్డు సభలను నిర్వహించి ఏర్పాటుచేసిన కౌంటర్ల లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు పత్రాలకు ఎలాంటి కొరత లేదని, అవసరమైన ప్రాంతాలలో దరఖాస్తు ఫారాలను మరిన్ని ఇచ్చేవిధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దరఖాస్తు ఫారాలను ప్రభుత్వమే ఉచితంగా అందజేస్తుందని అన్నారు. దరఖాస్తు ఫారాలను బయట డబ్బులు పెట్టి కొనుగోలు చేసుకోవద్దని ప్రజలకు సూచించారు. దరఖాస్తు పత్రంలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు సహా అన్ని వివరాలను నింపి ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించే 8 రోజులపాటు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ ఆదేశాల మేరకు కంప్యూటరైజ్డ్, డిజిటలైజ్ చేస్తామని అన్నారు. దరఖాస్తులను డిజిటలైజ్డ్ చేస్తున్నప్పుడు తప్పుడు వివరాలు ఉన్నప్పుడు సమస్య తలెత్తుతుందని, అందుకే దరఖాస్తు పత్రంలో సమగ్ర వివరాలు నమోదు చేయాలని ప్రజలకు సూచించారు. దరఖాస్తుల స్వీకరణ కోసం వృద్ధులు, మహిళలు, దివ్యాంగుల కోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూముకుంట మునిసిపల్ కమిషనర్, జైత్ రామ్ నాయక్ , పలువురు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఉమ్మడి మండలంలోని జాతీయ రహదారిపై పలు చోట్ల

## అండర పాస్ బ్రిడ్జిల నిర్మాణానికి స్థల పరిశీలన



పోచారంలో స్థల పరిశీలన చేస్తున్న లక్ష్మణ్, జాతీయ రహదారుల అధికారులు.

ఘట్‌కేసర్ రూరల్/ఘట్‌కేసర్ మేజర్‌న్యూస్(జనవరి 02) : హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై ఉమ్మడి మండలంలోని పలు చోట్ల అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణానికి రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, ఎన్‌హెచ్‌ఐ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలసి మంగళవారం స్థల పరిశీలన చేశారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ ఎన్‌టిపిసీ చౌరస్తాలో అండర్ పాస్ బ్రిడ్జినిర్మాణానికి, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మైసమ్మ గుట్ట సమీపంలో, అవుషాపూర్, అంకుషాపూర్ గ్రామాలలో అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణానికి అనుమతులు మంజూరు కావడంతో, జాతీయ రహదారుల అధికారులు, ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి, పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులతో కలసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు మంజూరైన మూడు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరిగతిని ప్రారంభించాలని సూచించారు. యుద్ద ప్రాతిపధికన అండర్ పాస్ బ్రిడ్జిలను మంజూరు చేయడం పట్ల కేంద్ర మంత్రి నితిన్ గట్కరి, సహకరించిన రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్‌లకు ప్రత్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్, సింగిరెడ్డి సాయిరెడ్డి, మేకల పద్మారావు, ఎస్టీ మోర్చ కార్యవర్గం సభ్యులు నానావత్ భిక్కునాధ్ నాయక్, బిజేపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, అవుషాపూర్ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి, ఎంపీటీసీ కొమ్మిడి శోభరాణి, మాజీ వైస్ ఎంపీపీ అచ్చిని నర్సింహా, పోచారం మున్సిపాలిటీ బిజేపి అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు విప్పర్ల హనుమాన్, ఘట్‌కేసర్ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌రావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ గౌడ్, పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆటిటీ బాల్‌రెడ్డి, నాయకులు గుండ్ల అంజనేయులు, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, నల్లవెల్లి శేఖర్, శంకర్ రెడ్డి, సింగిరెడ్డి నర్సింహ రెడ్డి, పాండు, మల్లేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆక్రమణదారుల నుండి దోబిఘాట్ స్థలాన్ని కాపాడాలి

- దోబిఘాట్ పునర్ నిర్మాణం చేపట్టాలి
- రజకవృత్తి దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ల అశయ్య



నిరసన తెలుపుతున్న రజక సంఘ నాయకులు

బోడుప్పల్, మేజర్ న్యూస్ (జనవరి 02)ః మేడ్చల్ జిల్లా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి చెంగిచెర్లలో రజకుల దోబిఘాట్ స్థలాన్ని ఆక్రమణదారుల నుండి కాపాడి కూల్చిన దోబిఘాటలను పునర్ నిర్మాణం చెయ్యాలని రజకవృత్తి దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ల అశయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నాడు చెంగిచెర్ల మూడేలయ యువజన రజకసంఘం జనరల్ బాడీ సమావేశం అధ్యక్షుడు అంబే శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ... చెంగిచెర్ల గ్రామ ప్రజలకు చింతల చెరువు వద్ద 1985 లో సర్వేనెంబర్ 57లో ఒక ఎకరా స్థలం ధోబి ఘాట్ కోసం కేటాయించి దోబిఘాట్‌ను నిర్మించడం జరిగిందని గత కొన్ని రోజుల నుండి చెంగిచెర్ల వివిధ కాలనీలకు చెందిన మురుగినీరంతా వచ్చి చెరువులో చేరడంతో దోబిఘాట్ కుడిపోయిందని దీంతో రజకులు కుల వృత్తి బట్టలు ఉతికేందుకు అనుకూలంగా లేకుండా పోయిందని దీనిని అసరగా చేసుకున్న కొంతమంది భూ కబ్జాదారులు దోబిఘాట్ స్థలాన్ని దోబిఘాట్ ను పూర్తిగా మట్టితో కప్పి కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. దీనిపై అధికారులు స్పందించి విచారణ జరిపి కబ్జాదారులపై చర్యలు తీసుకోని దోబిఘాట్ స్థలానికి భద్రత కోసం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కులవృత్తి చేసుకునేందుకు వీలుగా మోడ్రన్ దోబిఘాట్‌ను నిర్మించి వృత్తిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. అనేకమంది వృత్తిదారులు తమ ఇండ్ల ముందే బట్టలు ఉతిక్కుంటు వృత్తిని సాగిస్తూ జీవనం గడుపుతున్నారని వాళ్ళ యొక్క జీవన పరిస్థితులు ఇబ్బందులుగా ఉన్నాయని కావున ప్రభుత్వం ఆలోచించి వృత్తిదారులకు మెడ్రన్ దోబీఘట్, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఎస్ సుభద్ర మాట్లాడుతూ రజక వృత్తిదారులు వృత్తులు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు కొత్త ప్రభుత్వమైన వెంటనే రజక వృత్తిదారులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సట్టు రవి సోషల్ మీడియా రాష్ట్ర కో కన్వీనర్ రాపర్తి ప్రభాకర్, అధ్యక్షులు అంబే శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రాజేష్, కార్యదర్శి కృష్ణ, వెంకటేష్,కోశాధికారి బాలకృష్ణ, రమేష్,సలహాదారులు వెంకటేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పధకాలకు

# ధరఖాస్తు చేసుకోవాలి

### – జడ్పి చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి



ధరఖాస్తులు పరిశీలిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్యలు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 02) : కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలని మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాప్ సింగారం గ్రామంలోని పంచాయితీ కార్యలయంలో 5 గ్యారంటీలకు ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాని మంగళవారం స్థానిక సర్పంచ్ వంగూరి శివశంకర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైతుందని అన్నారు. అంతకు ముందు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ధరఖాస్తు స్వీకరణ పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ సిఈఓ దేవసహాయం, అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య ధరఖాస్తు ప్రక్రియను పరావేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అరుణ, ఎంపిఓ నందకిషోర్, వ్యవసాయ అధికారి బాసిత్, ఎంపిటీసీ మలిపెద్ది వెంకట్ రాంరెడ్డి, ఉపసర్పంచ్ అబేద భేగం, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్ బాబు, నాయకులు బద్దం కుమార్, కోరుబోతు చంద్రమౌలి, ప్రభాకర్ గౌడ్, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనను అందరూ

# సద్వినియోగం చేసుకోవాలి

### ★ చైర్మన్ చంద్రా రెడ్డి



కీసర, మేజర్ న్యూస్ (జనవరి 02)ః ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరే విధంగా సహకారం అందిస్తానని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పేర్కొన్నారు. ప్రజా పాలనలో భాగంగా మంగళవారం నాగారం మున్సిపాలిటీలోని 7 ,8,9,10వ వార్డుల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో చైర్మన్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమంలో ప్రతిఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.ఇప్పటివరకు నాగారం మున్సిపాలిటీలో ఆరు గ్యారంటీలకు 5,041 దరఖాస్తులు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.రాజేందర్ కుమార్, కౌన్సిలర్లు కౌకుంట్ల మమత, కోమరవెల్లీ అనిత, కొట్టే దివ్య, మున్సిపల్ మేనేజర్ కె. చంద్రశేఖర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ క్టర్ రాంరెడ్డి, బి ఆర్ .యస్ నాయకులు గూడూరు ఆంజనేయులు, కౌకుట్ల కృష్ణా రెడ్డి,కోమరవెల్లి సుధాకర్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీ హామీలను

# సద్వినియోగం చేసుకోవాలి

### ★ తహసిల్దార్ ఆర్ మనోహర్ చక్రవర్తి



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 02)ః రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ ఆర్ మనోహర్ చక్రవర్తి తెలిపారు. మండల పరిధిలోని మేక వనం పల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని జనవరి 6వ తేదీ వరకు అర్హులందరూ గ్రామసభల లో పాల్గొని దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దరఖాస్తులను స్వీకరిస్తూ దరఖాస్తులను నింపేందుకు అవసరమైన సలహాలు సూచనలు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పి శశిధర్ రెడ్డి, మత్స్యశాఖ అధికారి ఎంపీఓయాదగిరి, ఏపీ ఓ శంకర్ పంచాయతి కార్యదర్శి జగన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి లబ్దిదారునికి

# ప్రభుత్వ పథకాలు అందిస్తాం

### ★ఎంపిడిఓ రాజ మల్లయ్య



ప్రజాపాలనలో పాల్గొన్న నాయకులు అధికారులు

మర్పల్లి, మేజర్‌న్యూస్ (జనవరి02)ఃఅర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఎంపిడిఓ రాజమల్లయ్య పేర్కోన్నారు.మంగళవారం మర్పల్లి,పిల్లిగుండ్ల గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..... ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని తెలిపారు.అర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఆయన తెలిపారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు రాములు యాదవ్,ఎ.సంజీవరెడ్డిలు మాట్లాడుతూ..... ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి లబ్దిదారుడికి అందిస్తామని,ఎవ్వరో అబద్దాలు చెప్పి ప్రజలను మోసం చేయడానికి లేని పోని తప్పుడు ప్రచారాలు చేస్తూన్నారని వాటిని నమ్మకూడదనీ తెలిపారు. మెనిపెస్టో ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పథకాలు అందుతాయని వారు తెలిపారు.

# మెనిఫెస్టోలో ఇచ్చిన

# హామీలు నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం

### ★మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యు.రవీందర్



దరఖాస్తులు స్వీకరిస్తున్న కాంగ్రెస్ నేతలు.

మర్పల్లి,మేజర్‌న్యూస్ (జనవరి02)ఃమెనిఫేస్టోలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు యు.రవిందర్ తెలిపారు.బ్లాక్-2 అధ్యక్షుడు కిష్టారెడ్డి,నాయకులు ఖలీమొద్దీన్,సుభాష్‌యాదవ్, శేఖర్,దివాకర్,పాండు, మదూకర్,బూచన్‌పల్లి గ్రామ సర్పంచ్ జయా దయాకర్‌లు ప్రజాపాలనలో పాల్గోని లబ్దీదారుల ధరఖాస్తులను స్వీకరించారు.

# ప్రజా పాలనతోనే అన్ని వర్గాల సంక్షేమం

## – ఘణపూర్ సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి



ధరఖాస్తు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 02) : ప్రజా పాలనతోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమైతుందని ఘణపూర్ సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణపూర్ గ్రామంలో ప్రజా పాలన అభయ హస్తం 5 గ్యారంటీలకు ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు ధరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఈ నెల 6వరకు ధరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయని, ఎమైన సమస్యలు ఉంటే అధికారులను సంప్రదించాలని సూచించారు. అనంతరం ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, కీసర ఆర్‌డిఓ రాజేష్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశిల్దార్ సందీప్ కుమార్ రెడ్డి, ఉపసర్పంచ్ వేముల పరమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ వేముల మమత, నానావత్ రూప్‌సింగ్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ వేముల సత్తయ్య గౌడ్, వార్డు సభ్యులు చిలుగూరి భాస్కర్, వేముల పద్మ, వేముల శోభ, వేముల శ్వేత, వడ్త్య పవన్ నాయక్, కో ఆప్షన్ సభ్యులు నానావత్ సురేష్ నాయక్, ఫైల లతా, వట్టి ఇన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల అనిత, నాయకులు ఫైల జంగారెడ్డి, వేముల గోవర్ధన్ గౌడ్, గర్జకుంట నర్సింహా, వేముల శంకర్ గౌడ్, వేముల రాజు గౌడ్, చందర్ సింగ్, గడ్డం శ్రీను, మాజీ వార్డు సభ్యులు రామవత్ రాణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ధరకాస్తులు స్వీకరిస్తున్న సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

చౌడపూర్ మేజర్ న్యూస్ (జనవరి 02)။ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేయడం జరుగుతుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బందయ్య, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సతీష్ అన్నారు. మంగళవారం చోడపూర్ మండలం పరిధిలోని మక్తవెంకటాపూర్, వీరాపూర్ గ్రామాలలో వికసిత భరత్ కార్యక్రమంలో భాగంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచితంగా ఉజ్వల గ్యాస్, ఉచిత రేషన్ బియ్యం, ముద్ర లోన్స్, ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్ష యోజన స్కీం ప్రతి సంవత్సరము 342 రూపాయలు కట్టడం వలన 2 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ ద్వారా ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం 10 లక్షల రూపాయలు, అదేవిధంగా ప్రతి రైతుకు ఏడాదికి 6000, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా మహిళలకు పావుల వడ్డీ రుణాలు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచ్ అనంతరెడ్డి, బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ,హెల్త్ అసిస్టెంట్ వెంకటేష్, రాజు నాయక్, ఏఎన్ఎం జ్యోతి, యువకులు జనార్దన్, నరసింహులు, శివాజీ పాండురంగ, హరికృష్ణ, లింగం, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాజ సేవే లక్ష్యంగా యువత పని చేయాలి

### – సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి



సూర్య యూత్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మాజీ సింగల్ విండో డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 02) : సమాజ సేవే లక్ష్యంగా యువత పని చేసి ప్రజల మన్ననలను పొందినప్పుడే సార్ధకత ఉంటుందని ఘట్‌కేసర్ రైతు సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి అన్నారు. పోచారం పురపాలక సంఘం పరిధిలోని అన్నోజిగూడ పోచమ్మ ఆలయంలో ఆవరణలో సూర్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్యాలెండర్ అవిష్కరణ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో కలసి సూర్య యూత్ అసోసియేషన్ క్యాలెండర్ 2024 ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోచారం మున్సిపల్ ప్రజలందరికి నూతన సంవ్సతర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, ఆలయ చైర్మన్ కె.యం.రెడ్డి, నాయకులు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, రాదారం యాదగరి, దర్గబోయిన శ్రీనివాస్, రాదారం శ్రీశైలం, సింగిరెడ్డి అర్జున్ రెడ్డి, కొలుకులురి శ్రీనివాస్ యాదవ్, పావులూరి లోకేష్, నల్లవెల్లి మురళి, శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్, శంకర్, రఘురాం రెడ్డి, నవీన్, ప్రణత్ రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ మున్సిపల్ బిఆర్‌ఎస్ ప్రధానకార్యదర్శిగా బర్ల హరిశంకర్ ముదిరాజ్



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 02): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శిగా బర్ల హరిశంకర్ ముదిరాజ్‌ను నియమించారు. మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి ఆదేశానుసారం హరిశంకర్‌ను ప్రధానకార్యదర్శిగా నియమిస్తూ ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్ నియమాకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డిని బర్ల హరిశంకర్ ముదిరాజ్ నగరంలోని ఆయన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన బర్ల హరిశంకర్ పార్టీ పటిష్టతకు చేస్తున్న కృషిని గుర్తించి ప్రధానకార్యదర్శిగా నియమించినట్లు మున్సిపల్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. బర్ల హరిశంకర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తన ను నియమించిన, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు బండారి అంజనేయులుగౌడ్, చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డి, నాయకులు బొట్టు కృపానిధి ఉన్నారు.

## ఐనాపూర్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం

దోమ, మేజర్ న్యూస్ (జనవరి 02)။ దోమ మండలపరిధిలోని ఐనాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రజా పాలన అభయ హస్తం ఆరు గ్యారంటీల పథకాలను సర్పంచ్ గార్లపల్లి మల్లేష్ ఎంపీటీసీ విజయ ఆంజనేయులు ప్రారంభించారు. ఈ అభయస్థ పథకం ప్రతి ఒక్కరు అప్లై చేసుకోవాల్సిందిగా అయిన పూర్ గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుగ్గయ్య, ఏ. ఓ ప్రభాకర్, సెక్రటరీ మొగులయ్య, అయిన పూర్ కార్యదర్శి హరీశ్వర్ రెడ్డి, ఆర్ఐ సుదర్శన్ వార్డు సభ్యులు, గార్లపల్లి మల్లన్న



మేకల బాబు, ఐనా పూర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 21న ఘట్టు మైసమ్మ జాతర:ఈఓ భాగ్యలక్ష్మి



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జవవరి, 02): ఘట్‌కేసర్ పట్టణంలోని ఘట్టుమైసమ్మ అమ్మవారి జాతరను ఈ నెల 21న(ఆదివారం)నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ భాగ్యలక్ష్మి ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం ఆలయ ఆవరణలో ఈఓ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావ ని జంగయ్య యాదవ్, మాజీ సర్పంచ్ బండారి దాసుగౌడ్, గ్రామ పెద్దలు, కులసంఘాలు, పనిబాటల వారు హాజరు కాగా చర్చించి జాతర తేదిని ఖరారు చేశారు.

## 'కడా' స్పెషల్ ఆఫీసర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

కడా స్పెషల్ ఆఫీసర్ కుంచాల వెంకట్‌రెడ్డితో కాంగ్రెస్ నాయకులు



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 2): కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ (కడా) స్పెషల్ ఆఫీసర్ కుంచాల వెంకట్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. మంగళవారం కొడంగల్ క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఆసిఫ్‌ఖాన్, నాయకులు శ్రీనునాయక్, శంకరయ్య, కిషన్‌నాయక్, రాజునాయక్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

# దిగొచ్చిన అధికారులు

### దిర్సంపల్లి ప్రభుత్వ చెరువు శిఖం భూ అక్రమణపై స్పందించిన తాహసిల్దార్, ఇరిగేషన్, పోలీస్ యంత్రాంగం



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 02)။ అక్రమణ శిఖం భూమిపై అధికారులు దిగొచ్చి విచారణ చేశారు. ఈ విచారణలో ఆ భూమి ప్రభుత్వని శిఖం భూమిగా గుర్తించి ఆ భూమిని ప్రభుత్వ శిఖముగా తేల్చారు. కబ్జాదారిని ఖాళీ చేయవలసిందిగా తాహసిల్దార్, పోలీసు అధికారులు శిఖం భూమి కబ్జాదారునికి హెచ్చరించారు. ఒకవేళ నిబంధనలను దిక్కరించి మళ్లీ పొలంలోనికి వెళితే అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తామని హెచ్చరించారు. సమస్య పరిష్కారం కావడంతో నేడు జరగబోయే ఆందోళన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రైతులకు ఆందోళన తెలిపారు. స్పందించి సమస్య పరిష్కరించిన మండల తహసీల్దార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఇరిగేషన్ అధికారులకు అధికార యంత్రాంగానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు ఎహ్. సత్యయ్య, రఘురామ్ ధన్యవాదాలు తెలిపారు.

## బీటీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్. టి.రామ్మోహన్ రెడ్డి



పరిగి మేజర్ న్యూస్ (జనవరి 02)။ పరిగి నుండి షాద్ నగర్ రోడ్డు పనులను మంగళవారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాంమ్మోహన్ రెడ్డి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా రోడ్డు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.